ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.12.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చండీగఢ్‌లో కొత్త క్రిమినల్ చట్టాల అమలు విజయాన్ని జాతికి అంకితం చేశారు.

2. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్త ఢిల్లీలో 33 మంది విశిష్ట వ్యక్తులు, సంస్థలకు దివ్యాంగుల జాతీయ అవార్డులను ప్రదానం చేశారు.

3. భారతదేశం, చైనాల మధ్య సంబంధాల అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతను కాపాడుకోవడం చాలా అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు.

4. మహారాష్ట్రలో కొత్తగా ఎన్నికైన మహాయుతి ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి ముంబైలో సన్నాహాలు జరుగుతున్నాయి.

## PM CRIMINAL LAWS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చండీగఢ్‌లో కొత్త క్రిమినల్ చట్టాల అమలు విజయాన్ని జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, మన రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన హక్కులను నెరవేర్చడానికి ఉద్దేశించిన ఒక నిర్దిష్ట

అడుగుగా కొత్త క్రిమినల్ చట్టాల అమలు ను భావించాలని అన్నారు. ఈ కొత్త చట్టాలు దేశాన్ని వలస వారసత్వం నుండి విముక్తం చేస్తాయని అన్నారు. చండీగఢ్‌లో కొత్త క్రిమినల్ చట్టాలను విజయవంతంగా అమలు చేసినందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయవాదులు, చండీగఢ్ బార్ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మూడు కొత్త క్రిమినల్ చట్టాలను మూడేళ్లలో దేశవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు.

## NSD

**PREZ AWARDS**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్త ఢిల్లీలో 33 మంది విశిష్ట వ్యక్తులు, సంస్థలకు దివ్యాంగుల జాతీయ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము ప్రసంగిస్తూ... నేటి అవార్డు గ్రహీతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని, వారిని అనుకరించడం ద్వారా ఇతరు లు, సంస్థలు దివ్యాంగుల సాధికారత దిశగా ముందుకు సాగవచ్చని రాష్ట్రపతి తెలిపారు. వారికి నైపుణ్యాలను పెంపొందించడం, ఉపాధి కల్పించడం, ఉత్పత్తుల కొనుగోలులో ప్రాధాన్యత ఇవ్వడం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం వంటివి దివ్యాంగుల నాయకత్వ సామర్థ్యాలను పెంపొందిస్తాయని రాష్ట్రపతి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

NSD

**DIVAYANGS:**

ఈరోజు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కొత్త ఢిల్లీలో ఈరోజు దేశ వ్యాప్తంగా దివ్యాంగులకు ప్రయోజనం కలిగించే 16 కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సమ్మిళిత సమాజ సాధన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని అన్నారు.

NSD

**DAY:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో దివ్యాంగులకు సమాన అవకాశాలను కల్పించాలని స్పష్టం చేశారు. సవాళ్లను అధిగమించి ధైర్యంగా ముందుకు సాగే దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని, ధృడ నిశ్చయాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కొనియాడారు. వారు పూర్తి సామర్థ్యాన్ని, సాధికారతను సాధించేందుకు మన అందరం సమిష్టి గా కృషి చేయవలసిన బాధ్యత ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు.

PN

## REV. LS-JAISHANKAR

భారతదేశం, చైనాల మధ్య సంబంధాల అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి , ప్రశాంతతను కాపాడుకోవడం చాలా అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు. రెండు దేశాలు రానున్న రోజుల్లో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను తీవ్రతరం చేయడం , సమర్ధవంతంగా నిర్వహించడం అనే అంశాలపై చర్చిస్తాయని ఆయన చెప్పారు. చైనాతో భారత్ సంబంధాలలో ఇటీవలి అభివృద్ధిపై ఈరోజు లోక్‌సభలో మంత్రి ఒక ప్రకటన చేస్తూ , నిరంతర దౌత్య సంబంధాలను ప్రతిబింబించే తాజా పరిణామాలు భారత్-చైనా సంబంధాలను కొంత మెరుగుపరిచే విధంగా ఉన్నాయన్నారు.

## NSD

## DEFENCE - PROJECTS

21 వేల 772 కోట్ల రూపాయలకు పైగా ఐదు మూలధన సేకరణ ప్రతిపాదనలను రక్షణ పరికరాల సేకరణ సమితి ఆమోదించింది. ఈరోజు న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో భారత నావికాదళం కోసం 31 కొత్త వాటర్ జెట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్‌ల సేకరణకు అవసరమైన అంగీకారాన్ని మంజూరు చేసింది. తక్కువ తీవ్రతతో కూడిన సముద్ర కార్యకలాపాలు , నిఘా, పెట్రోలింగ్, తీరానికి దగ్గరగా ఉన్న శోధన , రెస్క్యూ

కార్యకలాపాలను నిర్వహించడానికి వీటిని రూపొందించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అదనంగా, ఈ నౌకలు యాంటీ పైరసీ మిషన్లలో , ముఖ్యంగా భారతీయ ద్వీప ప్రాంతాలలో , చుట్టుపక్కల ప్రభావవంతమైన పాత్రను పోషిస్తాయి. 120 ఫాస్ట్ ఇంటర్‌సెప్టర్ క్రాఫ్ట్‌ల సేకరణకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**REV. ANNAPURNA DEVI- WOMEN**

మహిళా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , మహిళా సారథ్యంలోని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంద ని కేంద్ర మహిళా , శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి అన్నారు. కొత్త ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... మహిళలకు అన్ని రంగాల్లో నాయకత్వ అవకాశాలను కల్పిస్తూ, మహిళల నేతృత్వంలో అభివృద్ధిని సాధించడమే ప్రధానమంత్రి దార్శనిక తని అన్నారు. బాలికల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇటీవల నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. నమో డ్రోన్ దీదీ , లక్పతి దీదీ వంటి కార్యక్రమాలు గ్రామీణ మహిళల కు స్వావలంబన కలిగిస్తున్నాయని , వారి కుటుంబాలు , సమాజాలలో గౌరవాన్ని తీసుకువస్తున్నాయని అన్నపూర్ణా దేవి తెలిపారు.

**NSD**

**MAHA - BJP SWEARING**

మహారాష్ట్రలో కొత్తగా ఎన్నికైన మహాయుతి ప్రభుత్వం ప్రమాణస్వీకారోత్సవానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ముంబైలో ఈరోజు బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా స్పష్టంగా తెలియనప్పటికీ , ఎమ్మెల్యే ఆశిష్ షెలార్ , ప్రవీణ్ దారేకర్, ప్రసాద్ లాడ్, ఇతరులతో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే ప్రమాణ స్వీకారోత్సవ సన్నాహాలను పరిశీలించారు. డిసెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమం

జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కేంద్ర మంత్రులు , గవర్నర్లు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు , ఉప ముఖ్యమంత్రులు , పార్టీ సీనియర్ నేతలు , సీనియర్ అధికారులను ఆహ్వానించారు. బీజేపీ, షిందే నేతృత్వంలోని శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (NCP) అజిత్ పవార్ వర్గం మహాయుతి కూటమి లో భాగస్వాములుగా ఉన్నారు.

## NSD

**ISRO:**

ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి రేపు సాయంత్రం నాలుగు గంటల ఎనిమిది నిమిషాలకు పిఎస్ఎల్వి సి -59 రాకెట్ ద్వారా ప్రోబా 3 ఉపగ్రహాలను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రయోగించనుంది. పిఎస్ఎల్వి సి -59 ఐరోపా అంతరిక్ష సంస్థకు చెందిన ప్రోబా-3 ఉపగ్రహాలను అత్యంత దీర్ఘ వృత్తాకార కక్షలోకి ప్రవేశపెడతారు.

NSD

## TN-COMPENSATION

తమిళనాడులో విల్లుపురం , కళ్లకురిచ్చి, తిరువణ్ణామలై, కడలూరు, ధర్మపురి, కృష్ణగిరిలో వరదల వల్ల నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ ఈరోజు 2 వేల రూపాయల సహాయాన్ని ప్రకటించారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. పూర్తిగా ధ్వంసమైన గుడిసెలకు 10 వేల రూపాయల స హాయం అందించడంతో పాటు ప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో వారికి ప్రాధాన్యం ఇస్తా మని చెప్పా రు. వరి పొలాలకు హెక్టారుకు 17 వేల రూపాయలు, శాశ్వత పంటలు , చెట్లకు హెక్టారుకు 22 వేల 500 రూపాయలు నష్ట పరిహారం చెల్లిస్తారు. ఆధార్ కార్డు, ఇతర పత్రాలు పోగొట్టుకున్న వారి కోసం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తారు. పుస్తకాలు, నోటు పుస్తకాలు పోగొట్టుకున్న విద్యార్థులకు కొత్త పుస్తకాలు అందజేస్తామన్నారు. తుఫాను వల్ల దెబ్బతిన్న వారి వివరాలను సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించింది.

NSD

**HOCKEY - JUNIOR ASIA CUP**

ఒమన్ లోని మస్కట్‌లో జరుగుతున్న పురుషుల హాకీ జూనియర్ ఆసియా కప్‌లో ఈరోజు సెమీ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. ప్రస్తుత విజేత భారత్, మలేషియాతో రాత్రి 8:30 గంటలకు తలపడుతుంది. పూల్ Aలో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు దక్షిణ కొరియాను 8-1తో ఓడించింది. అర్ష్ దీప్ సింగ్ హ్యాట్రిక్ సాధించగా, అరైజీత్ సింగ్ హుండాల్ భారత్ తరఫున రెండు గోల్స్ సాధించా రు. మరో మ్యాచ్‌లో పాకిస్థాన్-జపాన్ తతపడుతున్నాయి. ఈ టోర్నమెంట్ పదో ఎడిషన్ ఫైనల్ రేపు జరుగుతుంది.

**NSD**

**GAURAV DP-I 03.12.2024**

**PM CRIMINAL LAWS**

Prime Minister Narendra Modi dedicated the successful implementation of the New Criminal Laws to the nation in Chandigarh today. Union Home Minister and Minister of Cooperation Amit Shah was also present on the occasion. Addressing the event, Prime Minister Narendra Modi said that the implementation of the new criminal laws is a concrete step towards fulfilling the ideals that our constitution has envisioned for the citizens of our country. The Prime Minister said that these new laws will free India from the colonial legacy. Mr. Modi also thanked and congratulated the lawyers of the Punjab and Haryana High Court and the members of the Chandigarh Bar over the successful implementation of the new criminal laws in Chandigarh. Speaking on the occasion, Union Minister Amit Shah said that the three new criminal laws will be implemented in the entire country within three years. Mr. Shah said that the laws brought are made by Indians, in the Indian Parliament, and are designed to deliver justice to the people. Earlier, Mr. Modi and Mr. Shah also visited an exhibition on the three transformative new criminal laws - Bharatiya Nyaya Sanhita, Bharatiya Nagarik Suraksha Sanhita, and Bharatiya Sakshya Adhiniyam in Chandigarh. They also witnessed the live